


# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వినయ్‌భాస్కర్

కాజీపేట రూరల్: సీఎం కేసీఆర్ ప్రజలకు విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట బాపూజీనగర్ గెత్సెమనే చర్చి ప్రార్థన మందిరం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సంపూర్ణ ఆరోగ్య పరీక్షల కేంద్రాన్ని వినయ్‌భాస్కర్ సందర్శించి వైద్య సిబ్బంది, వైద్య పరికరాల నాణ్యతను తెలుసుకొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నాయకులు నార్లగిరి రమేష్, శ్రీనివాస్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ఉగాది వేడుకలు

కాజీపేట రూరల్/ ఖిలా వరంగల్/దేశాయిపేట: కాజీపేట సెయింట్ గాబ్రియల్ స్కూల్ ప్రాంగణంలో మంగళవారం ముందస్తుగా ఉగాది, రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ్‌ప్రకాష్ మాట్లాడారు. మన పండుగుల వెనక ఆచార వ్యవహారాలతో పాటు సైంటిఫిక్ రీజన్స్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు పండుగల ప్రాముఖ్యత, కుటుంబాల విలువలను, మానవ సంబంధాలు, విలువలు తెలుసుకోవాలని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ ఉగాది పర్వదినాన్ని గొప్పగా జరుపుకోవాలని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి, డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి సూచించారు. ఉగాది వేడుకలను వరంగల్ శివనగర్‌లోని ఏకశిల డీజీ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఎల్‌బీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో ఉగాది వేడుకలను మంగళవారం ముందస్తుగా నిర్వహించారు.


ఖిలా వరంగల్: ఏకశిలలో ఉగాది వేడుక

## రైతులు, గుడిసె వాసులకు పరిహారం ఇవ్వాలి

వరంగల్ రూరల్: వడగండ్ల వర్షానికి వరంగల్ జిల్లాలో పంట నష్టపోయిన రైతులతోపాటు, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని సీపీఎం వరంగల్ జిల్లా నాయకులు అదనపు కలెక్టర్ తానాజీ వాకాడేకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, ముక్కెర రామస్వామి, రత్నమాల, బాబు, మాలోతు సాగర్, యాదగిరి, ఎండీ.బషీర్, అరూరి కుమార్, సాంబయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

### సేవా దృక్పథం కలిగి ఉండాలి



కాశిబుగ్గ: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం అన్నపూర్ణ సేవాదళ్, వరంగల్ మహానగర పాలక సంస్థ ఉద్యోగులు, సీకేఎం గ్రౌండ్ వాకర్స్ మిత్ర బృందం సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ ఆవరణలో అన్నదానం చేశారు.

**ఇక ఆత్మీయ సమ్మేళనాలు**

హసన్‌పర్తి: నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేయనున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం తెలిపారు. ఈనెల 23న హసన్‌పర్తికి మంత్రి కేటీఆర్ రానున్నట్లు చెప్పారు.

**చిరుధాన్యాలతో ప్రయోజనం**

మడికొండ: చిరుధాన్యాలను తీసుకోవడం మహిళలకు, పిల్లలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని అంగన్‌వాడీ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం రాంపూర్‌లో చిరుధాన్యాలతో జంటలతో వంటల పోటీ, ప్రతిజ్ఞ చేయించారు.

**ఇష్టారాజ్యం**



వరంగల్: నగరంలోని 14వ డివిజన్‌లో మదురానగర్ కాలనీ రోడ్డు నంబర్-3లో నిర్మిస్తున్న సీసీ డ్రెయిన్ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయి. కాలనీ మ్యాప్‌లో ఈరోడ్డు వెడల్పు 40ఫీట్లు ఉంది. ఈడ్రెయిన్ పక్కనే ఉన్న యాజమాని స్థలం కంటే ముందుకు 2 ఫీట్లు జరిగి నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీర్లు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

**కాజీపేట దర్గాలో జోడో యాత్ర**

కాజీపేట రూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్‌పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. 48వ డివిజన్‌లో మంగళవారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు.

**పెద్దమ్మ తల్లి జాతరకు ఏర్పాట్లు**

ఖిలా వరంగల్: ఉగాది పర్వదినం సందర్భంగా వరంగల్ 37వ డివిజన్ పరిధిలోని ఖిలావరంగల్ తూర్పుకోటలో బుధవారం శ్రీ పెద్దమ్మ తల్లి జాతర జరుగనున్నది. జాతర పనులను ముదిరాజ్ కమిటీ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ పరిశీలించారు.

**హెల్మెట్ల పంపిణీ**

వరంగల్ చౌరస్తా: వరంగల్ చౌరస్తాలో శాఫ్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి యువకులకు హెల్మెట్లను మంగళవారం పంపిణీ చేశారు.

**చర్య తీసుకోవాలి**

వరంగల్ రూరల్: వరంగల్ బీసీ సంక్షేమశాఖ అధికారి శంకర్‌నాయక్‌పై వార్డెన్లతో తప్పుడు ఫిర్యాదు చేపించిన బీసీ.ఏ.డీ.ఓ రవీందర్ రెడ్డిపై చర్య తీసుకోవాలని వివిధ సంఘాల నాయకులు అదనపు కలెక్టర్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

### ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

నయీంనగర్: ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని, తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మంగళవారం హనుమకొండ ఏకశిల పార్క్ తాడు అధ్యక్షుడు ఆడెపు వెంకన్న అధ్వర్యంలో దీక్ష చేపట్టింది. తాడు అధ్యక్షుడు గుడిమళ్ల రవికుమార్ దీక్షను ప్రారంభించి, మాట్లాడారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.

### మల్లికాంబలో కంటి వెలుగు

హన్మకొండ అర్బన్: హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని హనుమకొండ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కిషన్, మెడికల్ ఆఫీసర్ రోహిత్, కృష్ణకళ, అనూష, తేజస్విని, మల్లికాంబ సంస్థ నిర్వాహకులు బండా రామలీల, కోడం కల్యాణ్, బండా సదానందం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.